# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 12 జూలై 2024




జిల్లా కలెక్టర్‌ను కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్

## బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

సంబేపల్లె, జులై 11, ప్రభాతవార్త:




బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని మండల విద్యాశాఖాధికారులు రమాదేవి, శ్రీనివాసులు తెలిపారు. గురువారం సంబేపల్లి మండల కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యావేత్త ప్రవేశ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా బడిఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సంబేపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపడుతున్న విద్యా పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర నాయక్, కె.జయమ్మ, రెడ్డయ్య రాజు, సీఆర్‌పీలు నరేంద్రరాజు, ఖాజావలి, వసుంధర, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు రవిచంద్ర ప్రసాద్, హరిత, ఎంఆర్‌సీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలి

- అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లను స్వాధీనం చేసుకోవాలి - రెవెన్యూ, పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ముమ్మరంగా తనిఖీ చేయాలి

రాయచోటి, జులై 11, ప్రభాతవార్త:

జిల్లాలో ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్ని ఇసుక స్టాక్ పాయింట్లున్నాయి, ఎంత ఇసుక లభ్యత ఉంది, నూతన ఇసుక విధానం ఏమిటి, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఏమేం చర్యలు తీసుకున్నారని అధికారులను లెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఏడు ఇసుక డిపోలు ఉన్నాయని కానీ అందులో జీరో శాతం ఇసుక ఉందని మైనింగ్ శాఖ ఏడీ వివరించారు. ప్రస్తుతం జులై నుంచి సెప్టెంబరు వరకు మాన్‌సూన్ కాలంలో రివర్లలో మైనింగ్ చేయరాదని ప్రభుత్వం సూచించిందన్నారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ నూతన ఇసుక విధానం అమలుపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం నిర్వహణ ఛార్జీలు వసూలుతో వినియోగదారులకు డిపోల ద్వారా ఇసుక సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లాలో నదులు, కెనాల్స్, బ్యారేజీలుల పరిధిలో డిసిల్టేషన్ పాయింట్లను వెంటనే గుర్తించి ఇసుక లభ్యతపై ఫీజబిలిటీ రిపోర్టును రెండు రోజుల్లోగా సమర్పించాలని ఇరిగేషన్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎంత మేరకు ఇసుక అవసరం ఉందని హౌసింగ్ పీడీని కలెక్టర్ ప్రశ్నించగా అంచనాగా 43వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం అవుతుందని హౌసింగ్ పీడీ పేర్కొన్నారు. ఎక్కడెక్కడ ఇసుక డంప్ అక్రమంగా చేశారో వాటన్నింటిని స్వాధీనం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్, మైనింగ్ శాఖ ఏడీ రవికుమార్, హౌసింగ్ పీడీ శివయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డీపీవో ధనలక్ష్మి, ఎస్ఈబీ, ట్రాన్స్‌పోర్టు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



రైతు బజార్‌లో

# రాయితీపై కందిపప్పు బియ్యం

రాయచోటి, జులై 11, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి రైతు బజార్‌లో రాయితీపై కందిపప్పు, బియ్యం ఇస్తున్నారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి రైతు బజార్‌లో రాయితీపై కందిపప్పు, బియ్యం పంపిణీ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతు బజారులో ఖాళీగా ఉన్న షాపులను భర్తీ చేసేందుకు రోడ్డుసైడ్ చిన్న చిన్న వ్యాపారులు ఎవరైనా టీకొట్లున్న, డ్రై ఫ్రూట్స్, ఆయిల్ విక్రేతలు టైలరింగ్, జనరల్ షాప్ తదితర వ్యాపారాలు చేసుకునే వారు రైతు బజార్‌లో షాపులు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 9 మంది చిరు వ్యాపారులకు నామమాత్రపు అద్దెకు రైతు బజార్‌లో షాపులు కేటాయించడం జరిగింది. ఒకే దేశం ఒకే ఉత్పత్తి అమలులో భాగంగా మార్కెట్ యార్డుకు ఉత్పత్తులు శాతం ఎంత, ఎంత మేరా వస్తున్నాయి తదితరాలను పరిశీలించి ఉత్పత్తులను రాష్ట్రం వెలుపలికి రవాణా చేసే అంశాలపై అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోరాయచోటి ఆర్డీవో రంగస్వామి, మార్కెటింగ్ శాఖ ఏడీ త్యాగరాజు, డీఎస్ఓ రఘురాం, జిల్లా మేనేజర్ శివరాం, రైస్, దాల్‌మిల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

రాయచోటి, జులై 11, ప్రభాతవార్త:

జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పేదరిక నిర్మూలనకు జనాభా నియంత్రణ కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం రాయచోటి ప్రాంతీయ వైద్యశాల, వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ మరియు విద్యాశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక జనాభా వల్ల వచ్చే సమస్యలు, చిన్న కుటుంబాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటామన్నారు. ప్రపంచ జనాభా 800 కోట్లు, భారతదేశ జనాభా దాదాపు 144 కోట్లు న్నారు. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలను ఆయన వివరించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, అధిక జనాభా దేశానికి భారం, బిడ్డకు బిడ్డకు ఎడం తల్లి బిడ్డకు వరం, కుటుంబ నియంత్రణ పాటిద్దాం, పేదరికాన్ని దూరం చేద్దాం, చిన్న కుటుంబం ఆనందానికి మూలం వంటి నినాదాలతో ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండయ్య, డీసీహెచ్ఓ డేవిడ్ సుకుమార్, రాయచోటి ప్రాంతీయ వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థుల ఆరాధ్య దైవం..గంగిరెడ్డి

2లో



మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అత్యుత్తమ వేదిక

అన్నమాచార్య యూనివర్సిటీ



Dr. C Gangi Reddy
Chancellor - Annamacharya University

ANNAMACHARYA UNIVERSITY

EXCELLENCE IN EDUCATION; SERVICE TO SOCIETY

(ESTD. UNDER AP PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION ) ACT, 2016)

RAJAMPET, Annamayya District, AP - 516126, India

COUNSELLING CODE : AITSPU

COURSES OFFERED

School of Engineering

B.Tech Programs
- Mechanical Engineering
- Electrical and Electronics Engineering
- Electronics and Communication Engineering
- Computer Science and Engineering
- Civil Engineering
- Artificial Intelligence and Data Science
- Artificial Intelligence and Machine Learning
- CSE (Internet of Things and Cyber Security including Block Chain Technology)
- CSE (Artificial Intelligence)
- CSE (Artificial Intelligence and Machine Learning)
- CSE (Data Science)

M.Tech Programs
- Computer Science and Engineering
- Embedded Systems
- Electrical Power Systems
- Structural Engineering
- Machine Design

School of Management
MBA

School of Humanities and Social Sciences
PG Course : M.A. in English

School of Health Sciences
UG Courses
- B.Sc. in Anaesthesiology Technology and Operation Technology
- B.Sc. in Medical Lab Technology
- BPT - Bachelor of Physiotherapy

School of Education
UG Course : B.Ed
PG Course : M.Ed.

School of Sciences
UG Courses
- B.Sc. in Computers
- B.Sc. in Programming & Data Science
- B.Sc. in AI and Data Analytics
- B.Sc. in AI & ML

PG Courses
- Master of Computer Applications (MCA)
- M.Sc. in Applied Mathematics
- M.Sc. in Physics
- M.Sc. in Chemistry

School of Agricultural Sciences
B.Sc. (Hons.) - Agricultural

Ph.D. in all disciplines

Center of Excellence
- SIEMENS Techincal Skills Development Institute
- 3D Experience Centre in Association with Dassault
- CM's Centre of Excellence
- IBM Centre of Excellence
- Community Radio Station Granted by Govt.of India
- Center of Excellence of EPAM, Hexaware, Zensar, Virtusa, Wipro Talent Next, Google Cloud, KAPTUS

Highlights
- UG Programs Accredited by NBA
- Accredited by NAAC with A Grade
- Accredited by Institute of Engineers (India)
- 57 Acre lush green campus and excellent Infrastructure
- World class library with 70000 + books & 4000 + Journals
- Innovation and incubation Centre
- State-of-the art computing facilities and laboratories
- Separate Hostel for Boys & Girls
- Vast Playgrounds & Various Indoor & Outdoor Sports and Games facilities

'A' Grade NAAC | NBA | AAA+ CAREERS360 | Ranked 42nd across India by DATAQUEST | 8th RANK THE WEEK

MoU with Foreign Universities: RWTH AACHEN UNIVERSITY, WISCONSIN, Penn

SOME OF OUR RECRUITERS: DXC, tcs, Cognizant, Infosys, wipro, ITC Infotech, Mphasis, carelon, Mu Sigma, HYUNDAI, accenture, HEXAWARE, Capgemini, IBM, virtusa, epam, Mindtree, Tech Mahindra, NTT DATA, Quest, HCL, VOLTAS, SUTHERLAND, AMARA RAJA

SALARY PACKAGE RANGES FROM ₹4 LPA - ₹20 LPA

Contact for Admissions: +91 8565 - 251252, 9848998641, 9154147257

www.annamacharyauniversity.edu.in Follow us: /Annamacharya Group



# విద్యార్థుల ఆరాధ్య దైవం..గంగిరెడ్డి

- నిరుద్యోగులకు ఆశ్రయం.. ఉపాధి..!

- జ్ఞానార్థులకు విద్యాబోధనే ఆయన జీవితలక్ష్యాలు

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

క్రమశిక్షణ కలవాడు కార్యశూర్యుడవుతాడు.. క్రమశిక్షణ లేనివాడు కార్యశూన్యుడవుతాడన్నది సూక్తి.. క్రమశిక్షణ, కార్యదక్షత, మెండుగా కలగలిపి ఉన్నందునే అన్నమాచార్య విద్యా సంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి ఉన్నత స్థానానికి చేరుకున్నారన్నది చరిత్రకు సాక్ష్యం..ఆంధ్రరాష్ట్ర విద్యారంగ చరిత్రలో ఆదర్శనీయుల గురించి మాట్లాడితే గంగిరెడ్డి గురించి తప్పక చెప్పుకోవాల్సి వస్తోంది. ఆయన ఒక లెజెండరీ. అరుదైన విద్యాసంస్థాధినేత. డెబ్బై ఏళ్ళ జీవిత పయనంలో ఆయన సాధించని విజయాలు లేవు. ఎక్కని గిరి శిఖరాలు లేదు. పరికించని పాతాళాలు లేదు. స్పృశించని సమస్యలు లేవు. కష్టాల కడలిని అవలీలగా దాటిన ధీరుడు. 24 గంటల్లో పదిహేను గంటల కాలాన్ని తాను నిర్దేశించుకొన్న గమ్యం వైపు నడక సాగిస్తున్నారు. రాజంపేట మండలం సిద్దులపల్లె మజరా తాళ్లపాకలో 1954 జూన్ 21వ తేదీన చొప్పా నారాయణరెడ్డి, రాజమ్మలకు జన్మించిన గంగిరెడ్డికి ఇంద్రాణి, సుజాత, అనసూయ, రమాదేవి అనే సోదరీమణులతో పాటు, యల్లారెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డిలనే సోదరులున్నారు. 2984అక్టోబర్ 4వ తేదీన శశికళతో వివాహం చేసుకున్న తరువాత అభిషేక్‌రెడ్డి, పూజితలకు వీరు జన్మనిచ్చారు. సిద్దులపల్లె పియస్ ఎలిమెంటరీ స్కూల్‌లో 1వ తరగతి నుంది 5వ తరగతి వరకు తాళ్లపాక హైస్కూల్‌లో 6వ తరగతి నుండి 7వ తరగతి వరకు, రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు తిరుపతి గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ (సైన్స్), శ్రీ కాళహస్తి ఎస్వీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ బికాం, తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ (ఎంకాం), ఉస్మానియా యూనివర్శిటీ పిజి కాలేజీ ఆఫ్ లా కళాశాలలో ఎల్ఎల్‌బి పూర్తి చేసిన గంగిరెడ్డి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని 1981లో హైదరాబాద్‌లోనే సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం సంపాదించారు. 1997లో అన్నమాచార్య విద్యా సంస్థలను అన్నమాచార్యుని జన్మస్థలమైన రాజంపేటలో 1997లో అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్టు పేరిట ఏర్పాటు చేశారు. ఆ తరువాత అంచెలంచెలుగా కడప, తిరుపతి, హైదరాబాద్‌ల్లో కూడా అన్నమాచార్య విద్యా సంస్థలను విస్తరించి నేడు ఈ విద్యా సంస్థలను స్వయంగా యూనివర్శిటీ స్థాయికి పెంచడం గంగిరెడ్డి కార్యదక్షతకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. గంగిరెడ్డి గురించి చెప్పుకుంటే ఎందరో పారి శ్రామికవేత్తలయ్యారు. వేల మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. అయితే తాను పుట్టిన ఊరిలో వేలమందికి ఉపాధి కల్పిస్తున్న వారిని వ్రేళ్లపై లెక్కించవచ్చు. అటువంటి వారిలో అగ్రగణ్యులు చొప్పా గంగిరెడ్డి. తన జన్మస్థలంలోనే విద్యా సంస్థలను నెలకొల్పి వేలాది మందికి ప్రత్యక్షంగా ఉపాధితో పాటు, పరోక్షంగా కూడా వేలాది మందికి ఉపాది అవకాశాలు కల్పించిన వినయ విధేయ విద్యా ప్రదాత గంగిరెడ్డి. నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు పైనే నిరంతర తపనతో పనిచేయడం వల్లే అన్నమాచార్య విద్యాసంస్థలు నేడు యూనివర్శిటీ స్థాయికి ఎదగడానికి దోహదపడ్డాయన్నది చరిత్రకు ఓ సాక్ష్యం. ఉన్నత ప్రమాణాల విద్యకే పెద్ద పీట వేస్తూ.. సృజనాత్మకత పెనవేసుకున్న సరస్వతీపుత్రుడిగా తాను ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా సామాన్యులలో ఒకరిగా ఉండేందుకే ఇష్టపడే అతని గొప్పతనం ముందు ఆడంబరం చిన్నబోతుందంతే అతిశయోక్తి కాదు. గంగిరెడ్డి కుటుంబ నేపథ్యం అతి పెద్ద లక్ష్య సాధనకు ఆర్థిక వనరులు సమకూర్చే పరిస్థితి కల్పించే స్థితిలో లేకున్నా పట్టుదలే అతన్ని విజయపధాన నిలిచేలా చేసింది. తాననుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్న తపనే నేడు అతి పెద్ద యూనివర్శిటీ స్థాయి విద్యా సంస్థల అధినేతగా రాణించేలా చేసింది. ఇందుకోసం ఆయన ఎంతో కష్టపడ్డారు.. పరితపించారు. నాడు ఎదురైన ఆర్థిక కష్టాల సమయంలో ఆదుకున్నవారు, ఆదుకోనివారు సైతం ఇప్పుడు అతన్ని కీర్తిస్తున్నారు. ఆయన కుటుంబంలోని అందరూ ఉన్నత విద్యావంతులే కావడంకు తోడు తన విద్యా సంస్థలకు అన్నమాచార్యుని పేరు పెట్టుకున్నందుకు తిరుమల తిరుపతి దేవస్థానంకు అన్నమయ్య 108 అడుగుల విగ్రహం ఏర్పాటుకు 7 ఎకరాల స్థలాన్ని వితరణ చేసిన ఆధ్యాత్మిక ఆదర్శ విద్యావేత్త గంగిరెడ్డి. ఎన్నో సత్కారాలు అందుకున్న గంగిరెడ్డి ఉమ్మడి రాష్ట్రం లో సబ్ రిజిస్ట్రార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రైవేట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థల అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా, ప్రైవేట్ సీనియర్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడిగా రాణించారు. బార్ అసోసియేషన్ నుండి అభినవ మయుడు బిరుదును, రాయలసీమ ఉత్సవ కమిటీ హైదరాబాద్ వారిచే రాయలసీమ రత్నం అవార్డును అందుకున్నారు. అలాగే ఎడ్యుకేషన్ ఎంటర్ ప్రైన్యూర్ అవార్డుతో పాటు ముఖ్యమంత్రుగా పనిచేసిన కొంజేటి రోశయ్య, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబునాయుడుల చేతుల మీదుగా అన్నమయ్య విద్యా సంస్థల్లో బెస్ట్ ప్లేస్‌మెంట్ అవార్డుతో పాటు విద్యా సాహితీ, ఆధ్యాత్మిక, కళా తదితర సంస్థల నుండి అందుకున్న సత్కారాలకు, సన్మానాలకు,

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ

బద్వేలు , జూలై 11 ప్రభాతవార్త :



పట్టణంలోని పాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు మరియు హోటళ్లను గురువారం మున్సిపల్ కమిషనర్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో పలు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో నిషేధిత ఫుడ్ కలర్స్, టేస్టింగ్ సాల్ట్, కల్తీ నూనెలు వాడుతున్నట్లు తేలిందని, ఇవి ప్రజల ఆరోగ్యాన్ని ఎంతగానో దెబ్బ తీస్తున్నాయని తమ దృష్టికి రావడంతోనే ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఈ దాడులలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు మరియు స్పూన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యం దెబ్బతేసే ఫుడ్ కలర్స్, నూనెలు, ప్లాస్టిక్ కవర్లు వాడినా తగిన చర్యలు ఉంటాయని ఆయా షాపులు మరియు హోటళ్ల వారిని హెచ్చరించారు.

## అర్హులైన పేద క్రైస్తవుల సమస్యలను పరిష్కరిస్తాం

బ్రహ్మంగారిమఠం, జూలై 11 ప్రభాతవార్త :



జిల్లావ్యాప్తంగా ఉన్న నిరుపేద క్రైస్తవులకు చట్టపరమైన ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి వస్తే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటటి జిల్లా అధ్యక్షులు రెవ. డాక్టర్ బిషప్, గొల్లపల్లి డానియేల్ (పాపయ్య) పేర్కొన్నారు. గురువారం మండలంలోని రవీంద్రానగర్‌లోని సమాధానకర్త ప్రార్థనా మందిరంలో ఏర్పాటుచేసిన క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటి (సీఐఏసీ) స్థాపకులు రైట్ రెవరెండ్ బిషప్ డాక్టర్ చేగుడి జాషువా డేనియల్ , జాతీయ గౌరవాధ్యక్షులు ఊటుకూరురాజకుమార్, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ మునగల మోసెస్‌లు పాల్గొన్నారు. అనంతరం కడపజిల్లా నూతన కమిటి ఏర్పాటు చేయడంతో పాటు ఈ కమిటికి నూతన అధ్యక్షులుగా రెవ. డాక్టర్ బిషఫ్ గొల్లపల్లి డానియల్(పాపయ్య)ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటిలో నాకు అప్పగించిన బాధ్యతను క్రిష్టియన్ల అభివృద్ధి కొరకు అలాగే సమస్యల కొరకు దేవుని సేవ కొరకు తాను ముందుండి పోరాడుతానని సమావేశంలో తెలిపారు. అనంతరం నియోజకవర్గాలు వివిధ మండలాల కమిటీలను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా యల్లటూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. వీరితోపాటు స్థానిక సంఘ కాపరి చిట్వేలి బాలగుర్రయ్య, జిల్లా అధ్యక్షులు ,ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయంతోపాటు వచ్చిన అతిథులను, దైవజనులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

చిన్నమండెం, జూలై 11, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని దేవపట్ల క్రాస్ రోడ్డు వద్ద గురువారం ఉదయం కారు ఢీకొన్న సంఘటనలో దస్తగిరిఖాన్ అనే వ్యక్తికి తీవ్రంగా గాయపడ్డాడు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. వివరాలలోకి వెళ్లితే దస్తగిరిఖాన్ రోడ్డు దాటుతుండగా రాయచోటి వైపు నుండి వచ్చిన కారు వేగంగా ఢీకొంది. ఈ సందర్భంగా దస్తగిరిఖాన్ తలకు, శరీరానికి తీవ్రంగా గాయాలైయ్యాయి. గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో బెంగుళూరుకు తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## వృద్ధాశ్రమంలో అన్నదానం..

కడప కార్పొరేషన్, జూలై 11, ప్రభాతవార్త:

అన్నదానం పుణ్య కార్యక్రమం వంటిదని, నిరాశ్రయులకు, వృద్దులకు, అనాథలకు యాచకులకు అన్నదానం నిర్వహించడంలో సంతోషం ఉంటుందని నేషనల్ మజ్దూర్ యూనియన్ కడప డిపో నాయకులు సుబ్బారావు పేర్కొన్నారు. కడప నగరం చిన్నమాచుపల్లెకు చెందిన కోడూరు సుబ్బారావు సతీమణి కీ.శే.కోడూరు కృష్ణవేణి 21వ వర్ధంతి సందర్భంగా గురువాకం కడప నగరంలోని చౌడమ్మ వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. గుండ్లకొండ రవి, రెడ్డిలక్ష్మణ్, వెంకట సురేష్‌బాబు, దామోదర్, టైలర్ రవి, ఎలక్ట్రీషియన్ మధు, సుబ్బారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అవినీతి లేకుండా అభివృద్ధి జరగాలి





బ్రహ్మంగారిమఠం, జూలై 11 ప్రభాతవార్త :

పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠాన్ని అన్ని విధాలా అవినీతి జరగకుండా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమైని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చింరాఉ. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటిసారి సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు పరిచయ కార్యక్రమం అనంతరం ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై చర్చించడం జరిగింది. ఒక్కొక్క శాఖ పరమైన సమస్యలను, జరిగిన అభివృద్దిని వివరించడం జరిగింది. అందులో భూ సమస్యలతో పాటు విద్యుత్, విద్య, మంచినీరు, ఇరిగేషన్, ఆర్టీసీ, ఐసీడీఎస్ శాఖలోని సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమెమ్మెల్యే ప్రతి పంచాయతీలో ప్రతి నెలా సర్పంచ్ ఎంపీటీసీలు సచివాలయం నందు వివిధ శాఖల అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసుకుని సమస్యలపై చర్చించారలన్నారు. తదుపర వచ్చే మండల సర్వసభ్య సమావేశంలో నాదృష్టికి తీసుకువచ్చే పరిష్కరించేలా చర్యలుతీసుకుంటామన్నారు.నా దృష్టికి వచ్చిన ఏ సమస్యలైనా వచ్చే సమావేశం నాటికి పరిష్కారం జరిగే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. మండల అభివృద్ధి జరగాలంటే పార్టీలకు అతీతంగా అందరి సహకారం అవసరమన్నారు.మొదటగా మండల అభివృద్ధితో పాటు బస్టాండు ఏర్పాటుకు చొరవ తీసుకుంటామని పేర్కొన్నారు. అధికారులు అవినీతికి పాల్పడకుండా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు తమ సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, తహశీల్దారు శ్రీనివాసులు, డిప్యూటి తహశీల్దారు జాన్సన్, అధికారులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బద్వేలు అర్బన్ , జూలై 11 ప్రభాతవార్త :



హాస్టల్లలో ఉన్నటువంటి విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, అపుడే ఎలాంటి వ్యాధులు దరిచేరవని హెల్త్ సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మజీ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ హాస్టల్‌లో దోమల నివారణకు అవసరమైన పిచికారి చేశారు. ఈ సందర్భంగా హెల్త్‌ఆఫీసర్ బ్రహ్మజీ మాట్లాడుతూ హాస్టల్ ప్రాంగనంలో విద్యార్థులు ప్రతి ఒక్కరూ భోజనం చేసేముందు పరిశుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారన్నారు. ముఖ్యంగా పట్టణంలో సీజనల్ వ్యాధులైన జ్వరాలు, దగ్గు, జలుబు ఎక్కువ శతం ఉన్నాయని ఎవరికైనా ఆరోగ్య సమస్యలు జ్వర ం, జలుబు లాంటి లక్షణాలు సంభవిస్తే నిర్లక్ష్యం వహించకుండా ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వార్డులో నిరంతరాయంగా ఆశ కార్యకర్త లు, ఏఎన్ఎంలు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహి స్తున్నాని, కావున వార్డులో ఎక్కడ ఆరోగ్య సమస్యలు తలెత్తినా సంబంధిత వైద్య సిబ్బందికి తెలపాల న్నారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం జయసుధ, ఆశ కార్యకర్త భార్గవి, హాస్టల్ వార్డన్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధుల దుర్వినియోగంపై సీఐడీ విచారణ చేపట్టాలి

కడప కార్పొరేషన్, జూలై 11, ప్రభాతవార్త:

మైనార్టీ నిధులను గోల్‌మాల్ చేసిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పాటు మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాను అరెస్టు చేయాలని కడప మాజీ డిప్యూటీ మేయర్, టీడీపీ నేత ఆరీఫుల్లా డిమాండ్ చేశారు. గురువారం కడప నగరంలో విలేకరులతో వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.15931 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే మైనార్టీలకు రూ.11324 కోట్ల నిధులను ఖర్చు చేసినట్లు చూపించిందన్నారు. అయితే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎక్కడే కానీ రాష్ట్రంలో ఉండే మైనార్టీలకు నిధులను ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో మైనార్టీలకు మెడికల్ క్యాంపుల కోసం రూ.వంద కోట్లు, యువత స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు కోసం రూ.400 కోట్లు ఖర్చు చేసినట్లు వైసీపీ ప్రభుత్వం చూపించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీఐడీ విచారణ చేసి నిధులను స్వాధీనం చేసుకొని దోషులను అరెస్టు చేయాలన్నారు. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు ఆస్తులను జగన్ దారాదత్తం చేశారని, సీఎం చంద్రబాబునాయుడు వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు అబ్దుల్, టీడీపీ నాయకుడు షామీర్‌బాషా పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి జనసేన నాయకులు

బద్వేలు , జూలై 11 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం జనసేన నాయకులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బసివిరమేష్ మాట్లాడుతూ పాఠశాలలో సుమారు 1600 పై చిలుకు విద్యార్థులు చదువుతున్నారని, కానీ అక్కడ మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, ఇదేమని హెడ్‌మాస్టర్‌ను అడగగా ఆయన ఏవో మాటలు చెబుతున్నారన్నారు. అలాగే స్కూలుకు 35 క్లాసు రూములు కావలసి ఉండగా 25 రూపములు ఉండడంతో పాఠశాలలో పిల్లలందరూ చెట్ల కింద కూర్చుని చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబందించి పూర్తి కాలేదని కోరగా కళాశాలకు సంబంధించిన బిల్లులు కూడా రాలేని, అంతేగాక అందరికీ తగినంతమంది టీచర్లు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్ ద్వారా విద్యాశాఖమంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నంద కిశోర్, మండల నాయకులు తరుణ్, వెంకటేశ్వర్లు, సాయి, గోపవరం మండల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ అందించాలి

సంబేపల్లె, జూలై 11, ప్రభాతవార్త:



క్షయ వ్యాధి నిర్మూలనకు 60 సంవత్సరాలు పైబడిన వృద్దులకు షుగర్ వ్యాధిగ్రస్థులకు టీబీ వ్యాధిగ్రస్థులకు అర్హులైన ప్రతి ఒక్కరికి అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్‌ను అందించాలని రాష్ట్ర పర్యవేక్షకుడు రవీంద్రకుమార్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.శైలజ తెలిపారు. గురువారం గున్నికుంట్ల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ సిబ్బంది అందిస్తున్నప్పుడు పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ నగేష్, ఎంఎల్‌హెచ్‌పీ కృష్ణవేణి, ఏఎన్ఎం కృష్ణవేణి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధిక జనాభా దేశ అభివృద్ధికి అవరోధం

బద్వేలు, జూలై 11 ప్రభాతవార్త :

అధిక జనాభాతో దేశ అభివృద్ధికి అవరోధమని తొట్టిగారిపల్లె వైద్యాధికారి కారిణి డాక్టర్ పి. జ్యోష్ణ స్వర్ణలత పేర్కొన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అధిక జనాభా కారణంగా తగినని వనరులు లేక ఇబ్బంది పడవలసి ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ ఒకరులేక ఇద్దరు పిల్లలతో కుటుంబ పద్ధతులు పాటించి బిడ్డ, బిడ్డకు ఎడమ కనీసం మూడు సంవత్సరాలు పాటించాలని , తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు అవలంభించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ జే. వినయ్‌కుమార్, వైద్యసిబ్బంది శ్రీనివాసులు, వెంగయ్య, చంద్రావతి, వెంకటమ్మ పాల్గొన్నారు.

## దేవరాయినల్లగంగమ్మ హుండీ ఆదాయం రూ.3,37,806

సంబేపల్లె, జూలై 11, ప్రభాతవార్త:



దేవ రాయినల్ల గంగమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ.3,37,806 వచ్చినట్లు ఆలయ ఈవో కొండారెడ్డి తనిఖీ అధికారి రవిలు తెలిపారు. గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. హుండీ ద్వారా వచ్చిన నగదు మొత్తం దేవస్థానం ఖాతాలో జమ చేయడం జరిగింది. వాదాయశాఖాధికారులు, ఈవో కొండారెడ్డి, పోలీసు సిబ్బంది, బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు, మట్టి వేణుగోపాల్, పోలు సురేంద్ర, వెంకటరమణ, భాస్కర్, రామచంద్ర, కటారి సుబ్రమణ్యం, ప్రతాప్, నల్లగంగమ్మ స్టోన్ క్రషర్ శ్రీనివాసులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు

చిట్వేలి, జులై 11, ప్రభాతవార్త:



అంగన్‌వాడీ కేంద్రాలలో బోధన మరియు సహాయక సిబ్బంది సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శశికళ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సభాభవనంలో చిట్వేలి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న తాను మాట్లాడుతూ తల్లీ పిల్లల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే అంగన్‌వాడీ కేంద్రాలలో సిబ్బంది ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తప్పనిసరిగా విధులు నిర్వహించాలన్నారు. పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలన్నారు. స్థానిక సీడీపీవో రాజేశ్వరి ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ పథకం ద్వారా ప్రాజెక్టు పరిధిలోని 25 ఐసీడీఎస్ సెంటర్లకు మంజూరైన ఆర్వో వాటర్, నీళ్ల డ్రమ్ము, న్యూట్రీ గార్డెన్, రైన్ వాటర్, హార్వెస్టింగ్, ఎల్ఈడీ టీడీలను అందజేశారు. ఈ సెంటర్లకు భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు వాటి అభివృద్ధికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నీతి ఆయోగ్ సహకారంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు సమావేశంలో జిల్లా డీఈవో నాగరాజ్, జిల్లా ప్రాజెక్టు సమన్వయకర్త సైపుల్లా, స్థానిక ప్రాజెక్టు సూపర్‌వైజర్లు వసుంధరమ్మ, విజయకుమారి, విశాలాక్షి, సురేఖ రాణి, బీపీసీ ధనలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టండి

రైల్వేకోడూరు,జులై 11,ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టాలని అన్నమయ్య జిల్లా ఐసిడిఎస్ పిడి శశికళ అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని తీసిల్దార్ కార్యాలయంలో కోడూరు సి డి పి ఓ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు మండలాలకు చెందిన ఐసిడిఎస్ అంగన్వాడి వర్కర్లు,సూపర్వైజర్లు కు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 లోపు ఉన్న యువతి యువకులకు వివాహాలు చేయకూడదని దీనిపై చట్టాలు కఠినంగా ఉన్నాయని, ముఖ్యంగా అంగన్వాడి వర్కర్లు దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని వారు పేర్కొన్నారు.ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు నిర్వహిస్తామని, అందులో సంబంధిత అంగన్వాడి సిబ్బంది హాజరు పట్టిక, గర్భవతులకు పోషణ ఆహారం తదితర వాటిని జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె సూచించారు.కోడూరు చిట్వేలి ఓబులవారిపల్లె మూటు మండలాల్లో త్వరలోనే అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తున్నామని విధులు పట్ల బాధ్యతగా ఉండాలని లేని పక్షంలో శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ సరళా దేవి,స్టాఫ్ నాగరాజు, మూడు మండలాల సైపర్వైజర్లు, గుణపతి, యశోద, సుబ్బలక్ష్మి, అనసూయ, మణిమ్మ, వెంకటమ్మ తదితరులతో పాటు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు పరిశుభ్రం చేయించాలి

బద్వేలు, జూలై 11 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నకేశంపల్లెలో గల సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల కాలువల గురించి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మున్సిపల్ డిఈ మరియు ఏఈలతో చర్చించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కావున డ్రైనేజీలు పరిశుశ్రభ్రం చేయించాలని సూచించారు. అంతేగాక గ్రామంలో నెలకొన్న అనేక సమస్యల గురించి వారికి తెలియజేయడంతో తక్షణమే వాటికి పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

బద్వేలు అర్బన్, జూలై 11 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్‌అసోసియేషన్ (ఏపీ హంస) కార్యవర్గం ఎన్నిక జిల్లా అధ్యక్షులు రాజారత్నం, జిల్లా సెక్రటరీ చంద్రమౌళిల ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో భాగంగా అధ్యక్షులుగా నరసింహ ప్రసాద్, సెక్రటరీగా జాన్ విలియం, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వెంకటసుబ్బయ్య, ట్రెజరర్‌గా రామతీర్థం, ఉపాధ్యక్షులుగా వాణిశ్రీ, సుబ్బనరసమ్మ, రమణయ్య, వెంకటసుబ్బయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గాయత్రి, గుర్రమ్మ, నాగేశ్వరరావు, ఈశ్వరమ్మలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ బద్వేలు తాలూకా అధ్యక్షులు హుసేనయ్య సెక్రటరీ పుష్పరాజ్, ట్రెజరర్ బ్రహ్మజి, ప్రొద్దుటూరు తాలూకా ఏపీజీఈఏ సెక్రటరీ రామచంద్రయ్య, సిద్దవటం తాలూకా ఏపీజీఈఏ ప్రెసిడెంట్ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

బద్వేలు, జూలై 11 ప్రభాతవార్త :

ప్రపంచ జనాభా దినోత్సవంను ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆరోగ్యం కేంద్రం పరిధిలో సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ తల్లిబిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం ఉండాలన్నారు. అధిక జనాఆ వల్ల వైద్యం, విద్య, ఆరోగ్యం, సరైన గృహ వసతి ఉండవన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం మాట్లాడుతూ ఒక్కరూ లేక ఇద్దరు పిల్లలతో కుటుంబ పద్ధతులు పాటించి బిడ్డకు బిడ్డకు ఎడమ కనీసం మూడు సంవత్సరాలు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతిలో అవలింబించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సుప్రజ, కేశవయ్య, దుర్గప్రసాద్, ఆరుణ, కుమారి, శోభన్‌బాబు, కృష్ణప్రియ, సంతమ్మ, సుజాత, ఇందిరమ్మ, వెంకటేశ్వర్లు, విజయభాస్కర్, కృష్ణమోహన్, మహిత, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కొండకు పెరిగిన ఆదాయం

తంబళ్లపల్లె, జులై 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ హుండీ ఆదాయం ఘనసీయంగా పెరిగినట్లు దేవాదాయశాఖ ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, ఈవో రమణ, జూనియర్ అసిస్టెంట్ కొండకిట్టలు విలేకరులకు తెలిపారు. గురువారం ఉదయం స్వామి వారి హుండీ లెక్కింపు చేపట్టారు. ఏడాది 9.3.24 నుంచి 11.7.24 వరకు రూ.679677 ఆదాయం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

## ధోబీ ఘాట్ స్థల పరిశీలన

తంబళ్లపల్లె, జులై 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని చిన్నేరు సమీపంలో ప్రభుత్వ భూములు ధోబీఘాట్ ఏర్పాటుకు స్థల పరిశీలన జరిగింది. గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రెడ్డప్ప, మండల అధ్యక్షుడు నాగరాజుతో పాటు రజకులు దోబీఘాట్‌కు స్థలం ఏర్పాటు చేయాలని తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఆయన స్పందించి తంబళ్లపల్లెకు సమీపంలోని చిన్నేరు వద్ద గల భూములను పరిశీలించాలని వీఆర్వో రమణను ఆదేశించారు. ఈ మేరకు ఆయన పరిశీలించారు. దోభీఘాట్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్య పరిష్కారానికి అధికారులు సహకరించాలని ఆ సంఘం నాయకులు రెడ్డప్ప, నాగరాజులు కోరుతున్నారు.

## అధిక జనాభా అనర్థాలకు మూలం

పీలేరు, జూలై 11 ప్రభాతవార్తః

ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని కేవిపల్లె మండలం గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేస్తూ వికసిత్ భారత్ మహోత్సవాన్ని పురస్కరించుకుని కుటుంబం సంతోషం శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పద్దతులపై బంధుమిత్రులకు ఇరుగుపొరుగు వారికి అవగాహన కల్పిస్తామని తద్వారా కుటుంబ నియంత్రణ పద్దతులను పాటించేలా ప్రయత్నం చేస్తామన్నారు. అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో వివిధ రకాల తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్దతులు వాటిసేలు ఉచితంగా లభిస్తాయని అర్హులైన దంపతులు వారికి ఇష్టమైన సరైన పద్దతిని ఎంచుకుని పాటించి జనాభా నియంత్రణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గర్నిమిట్ట గ్రామంలో జిల్లెళ్లమంద పీహెచ్‌సీ వైద్యురాలు సాయిశిరీష, ఆధ్వర్యంలో ఆరోగ్య , 104 వాహన సిబ్బంది నూతనకాలువ గ్రామంలో చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం అధిక జనాభా అనర్థాలకు మూలం, కుటుంబ నియంత్రణ పాటించండి జనాభా పెరుగుదలను అరికట్టండి లాంటి నినాదాలతో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అర్చన, సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మీ, రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం, రుక్మిణి, ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా సామగ్రి వితరణ

పీలేరు, జూలై 11 ప్రభాతవార్తః

మండలంలోని దేవలవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ.10వేలు విలువ గల విద్యా సామగ్రిని వితరణ చేశారు. పులిచెర్ల మండలం అరవ బండ్లపల్లెకి చెందిన సుధాకర్‌నాయుడు తల్లి పద్మావతమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు గురువారం అందించారు. విద్యాసామగ్రి పలకలు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యాసామగ్రిని అందించారు. ఈకార్యక్రమంలో పీలేరు ఎంఈఓలు లోకేశ్వరరెడ్డి, పాఠశాల హెచ్ఎం విశ్వనాదరెడ్డి, ఉపాధ్యాయులు సురేష్‌బాబు, సుధాకర్‌నాయుడు, సాంబశివనాయుడు, సుబ్రమణ్యం నాయుడు, పరందామనాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తాం



**జమ్మలమడుగు, జులై 11, ప్రభాతవార్త:**
జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజలు తమకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు చదిపిరాళ్ల గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం స్థానిక పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డీకే కొండారెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్యాపక సిబ్బందికి జీతాలు చెల్లించాలి



**మదనపల్లెక్రైం, జులై 11 ప్రభాతవార్త :**
పట్టణంలోని బిటి కళాశాలలోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదని అటెండెన్స్ తొలగించడం, ఆర్డర్స్ ఇవ్వకపోవడం యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నారని మంత్రి నారాలోకేష్ చిత్రపటానికి విన్నవించారు. 18మంది అద్యాపక సిబ్బంది, 14మంది అద్యాపకేతర సిబ్బంది పేర్లు రాయడం జరిగింది.దీనిపై విచారణ కూడా జరిగిందన్నారు. ఇప్పటి ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి ఫిబ్రవరి నెలలో వచ్చినా ఆర్డర్స్ ఇవ్వకపోవడగమే కాక మాకు 4నెలలనుంచి అటెండెన్స్ పెట్టడం లేదని వాపోయారు. ఇలాంటి ప్రిన్సిపాల్స్ ఉంటే విద్యార్థులు కూడా కళాశాలలో చేరరని వారు పేర్కొన్నారు. మాకు ఇబ్బందిపెడుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారని తెలిపారు. మాకు జీతాలు చెల్లించి మా కుటుంబాలను కాపాడండి అంటూ బిటి కళాశాలలో పనిచేసే సిబ్బంది అందరూ పేద, మధ్య తరగతికి చెందిన వారమని తెలిపారు. తగిన న్యాయం చేయాలని వారు మంత్రికి విన్నవించారు.

## ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :**
ఆర్టీసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్టీసి డిపో ప్రాంగణంలో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ 73వ ఆవిర్బావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిఐ. బాబు మాట్లాడుతూ ఆర్టీసిలో పనిచేస్తున్న సిబ్బంది వివిధ రకాల ఒత్తిళ్ళకు గురవుతూ అనారోగ్య పాలవుతున్నారన్నారు. పనిఒత్తిడి తగ్గించి, మహిళా కండెక్టర్లకు రాత్రి సమయాల్లో డ్యూటీలు వేయడం రద్దు చేయాలన్నారు. ఇతర ఉద్యోగస్తుల కంటే ఆర్టీసిలో పనిచేస్తున్న కార్మికుల పరిస్తితులు బిన్నంగా ఉన్నాయన్నారు. ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి క్రిష్టప్ప, నియోజకవర్గ కార్యదర్శి ముబారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, ఆర్టీసి యూనియన్ అధ్యక్షులు పూల శ్రీనివాసులు, సెక్రటరీ హుస్సేన్, ఆజాద్, చంద్రకళ, సుగుణ, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు గెలుపుపై మొక్కు తీర్చుకొన్న అభిమాని



**మదనపల్లెక్రైం, జులై 11 ప్రభాతవార్త :**
సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చంద్రబాబునాయుడు గెలిచి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తే తరిగొండలోని లక్ష్మీనరసింహస్వామి గుడికి వచ్చి మొక్కు తీర్చుకొంటానని టిడిపి అబిమాని రవి అనే భక్తుడు మొక్కుకొన్నాడు. ఇందులో భాగంగానే శనివారం మదనపల్లె నుంచి కాలి నడకన టిడిపి జెండా చేతబూని తరిగొండలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి గుడికి కాలినడకన తన స్నేహబృందం ఎం.శ్రీరాములునాయుడు, జి.నాగరాజునాయుడులతో కలసి వెళ్ళి గుండుచేయించేకొని మొక్కు తీర్చుకొన్నాడు. దీంతో ఆయన తన మొక్కును తీర్చుకొన్నందుకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## పీర్లు పండగకు ముస్తాబవుతున్న బాబయ్యలు

**రామసముద్రం, జులై 11 ప్రభాతవార్త :**
రామసముద్రం మండలంలోని తిరుమల రెడ్డిపల్లె దిగువపేట, ఎగువపేట ఆర్‌నడింపల్లె గ్రామాల్లో కొలువు దీరిన గంధపు పీర్లు మొహరం ఉత్సవాల్లో భాగంనగా మండల కేంద్రం పీర్ల మకాన్, హిందూ ముస్లింలు అత్యంత భక్తితో మొక్కుకొని గందపు పీర్లను కొలువుతీర్చారు. గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు, ప్రజలు పీర్లకు పూజలు చేసి సదివింపులు చేశారు. ఈ పీర్లను 9రోజులు పాటు కొలువు దీరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కమిటీ సభ్యులు సర్దార్‌బాషా, మాబూసాబ్, అన్సర్‌బాషా, బాసూసాబ్, అమీర్‌సాబ్, మస్తాన్ వల్లి, చింతకుంటబాబు, మస్తాన్, సయ్యద్, భర్కత్, హిందూ సోదరులు, భక్తాదులు పాల్గొన్నారు.



# అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం





**తొండూరు, జులై 11, ప్రభాతవార్త ః**
అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని వైద్యులు అరీఫుల్లా అన్నారు. జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని తొండూరులో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహనర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ చిన్నకుటుంబం ద్వారానే ఆరోగ్యం, విద్య, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం, తదితర నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటరు మల్లయ్య, ఆరోగ్య కార్యకర్తలు ఆంజనేయులు, శుక్రు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.
**- వేంపల్లె ః** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లె కమ్యూనిటీ హెల్త్ కేంద్రం నుండి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు స్వాతిసాయి మాట్లాడుతూ ప్రపంచ జనాభా పెరుగుదల సమస్యల వల్ల ప్రజలలో అవగాహన పెంచేందుకు ర్యాలీ నిర్వహించామని తెలిపారు. జనాభా ఎక్కువైతే తినేందుకు ఆహారం, నీరు, ఇతరత్రా కొరత ఏర్పడుతుందని వివరించారు. హెల్త్ ఎడ్యుకేటరు షఫివున్నీసా బేగం మాట్లాడుతూ జనాభా ఎక్కువవడానికి గల కారణాలను వివరించారు. ఒకవైపు కుటుంబ నియంత్రణ పాటిస్తూ మరోవైపు యువతను అభివృద్ధి వైపు నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాలు వద్దు.. సరైన వయసులో వివాహం ముద్దు, అంటూ పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరత్నం, ఎంపీహెచ్ఈవో ఫకృద్దీన్, సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, అరుణాదేవి, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు విద్యుత్ కోసం మూడు సబ్‌స్టేషన్‌లకు ప్రతిపాదనలు

**నిమ్మనపల్లె, జులై 11 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె మండలంలో విద్యుత్ సరఫరా నాణ్యత వినియోగదారులు అందించేందుకు మండలంలోని మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చొరవతో ప్రతిపాదనలు పంపినట్లు ఏఈ వసంతరెడ్డి తెలిపారు. ప్రస్తుతం మండలంలో నిమ్మనపల్లె, వెంగంవారిపల్లె, రెడ్డివారిపల్లె సబ్‌స్టేషన్లు ఉండగా వ్యవసాయానికి విద్యుత్ కొరత అధికంగా ఉండడంతో నూతనంగా తవళం, అగ్రహారం, చల్లావారిపల్లెలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల కోసం ప్రతిపాదనలు తయారు చేసి ఎమ్మెల్యే చొరవతో పై అధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం మండలంలోని పది పంచాయితీల్లో 5600 వ్యవసాయ కనెక్షన్లు ఉండగా, గృహాలకు 8300, గ్రామాల్లో నీటి సరఫరాకు 600 విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు కలవన్నారు. గత ఐదేళ్ళుగా మండలంలో 2600మంది రైతులకు వ్యవసాయానికి ట్రాన్స్‌ఫార్మర్లు అందించినట్లు ఆయన తెలిపారు.

## రాజంపేట టిడిపి ఇన్చార్జిగా సుగవాసికే..!

**నందలూరు, జులై 11, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా సుగవాసి సుబ్రహ్మణ్యంకి ఇస్తే అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసి అందరిని కలుపుగోలుగా 2024 ఎన్నికల్లో తిరిగిన అభ్యర్థి కి ఇంచార్జిగా ఇస్తే రాజంపేట నియోజకవర్గంలో ఉన్న ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు వీలుగా ఉంటుందని అలాగే నియోజకవర్గ అభివృద్ధికి ఆయన కృషి చేసే గుణం కలిగిన వ్యక్తి అని అన్నారు.రాజకీయంగా టిడిపి పార్టీకి వారి కుటుంబం కొన్ని సంవత్సరాలుగా అనుబంధం కలిగి ఉండడం రాజంపేటకు కలిసే వచ్చే అంశామని ఆయన అన్నారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఉపాధి,ఉద్యోగ కల్పనకు అన్నమయ్య డ్యాం నిర్మాణానికి తనదైన కృషి చేయగల సమర్థుడు సుగవాసి అని తీటి సుబ్బరాయుడు అన్నాడు.గత ఎన్నికల్లో ఆయన నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకొని ముందుకు నడిచిన వ్యక్తి కనుక నేడు ఆయనకు ఇన్చార్జిగా ఇస్తే పనిచేసిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ రాజంపేట పై ప్రత్యేక దృష్టి సాధిస్తామని నియోజకవర్గ ప్రజలకు మాటిచ్చారని అందుకు అనుగుణంగా నియోజకవర్గ పోటీ చేసి ఓడిపోయిన సుగవాసికి ఇన్చార్జి బాధ్యత ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు.

## మరింత మెరుగైన సేవలు



**రైల్వేకోడూరు, జులై 11, ప్రభాతవార్త:**
సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు పొందవచ్చని రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు సచివాలయాన్ని లాంఛనంగా సాయి వికాస్ రెడ్డి ప్రరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సచివాలయాల ద్వారా మెరుగైన సేవలను పొందవచ్చనని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పట్టణాల్లోకి వెళ్ళకుండా వారి ఉన్న గ్రామాలలోని సచివాలయాలు చక్కటి సేవలను సొంతం చేసుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా రైతులకు, విద్యార్థులకు చక్కటి సేవలను సచివాలయాల ద్వారా పొందవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటి సేవలను ప్రారంభించింది, నారా చంద్రబాబు నాయుడే అని, రానున్న రోజుల్లో సచివాలయాల ద్వారా చక్కటి సేవలను రాష్ట్రంలోని ప్రజలు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌గా ఎల్లయ్య

**కలికిరి, జులై 11, ప్రభాతవార్త:**
కలికిరి మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్‌గా పంచాయతీలోని 14వ వార్డు మెంబర్ ఎల్లయ్యను పంచాయతీ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అదే విధంగా ఇటీవల కలికిరి ఉప సర్పంచ్ నూరిన్నీసా ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేయడం జరిగింది. దీంతో గురువారం కలికిరి మండలం ఈవోఆర్డీ పరశురాం పంచాయతీ ఈవో గురుమోహన్‌ల ఆధ్వర్యంలో పంచాయతీ వార్డు సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీలోని వార్డు సభ్యులు 14వ వార్డు మెంబర్ ఎల్లయ్యను ఉప సర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగింది. దీంతో అధికారులు కలికిరి పంచాయతీ ఉపసర్పంచ్ ఎల్లయ్యగా ధ్రువీకరించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ కలికిరి మేజర్ పంచాయతీ అభివృద్ధి రెడ్డివారి కుటుంబం సహాయ సహకారాలతో పంచాయతీని అభివృద్ధి చేస్తానన్నారు.



## ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**రామాపురం, జులై 11, ప్రభాతవార్త:**
మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దారు శ్రీనివాసులు అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాగులు, వంకలు, గుట్టలు, చెరువులు ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో భూ ఆక్రమణ జరగకుండా చర్యలు తీసుకోవాలని వీఆర్వోలను ఆదేశించామన్నారు. ఇప్పటికే పలు గ్రామాల నుంచి భూ ఆక్రమణ చేస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదు వస్తున్నాయని, అలాగే మట్టి, ఇసుక అధికారుల అనుమతి లేనిదే తరలిస్తే రూ.10వేలు జరిమానా విధిస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ సిద్దేశ్వరరావు పాల్గొన్నారు.



## పనులను వేగవంతం చేయాలి

**కలికిరి, జులై 11, ప్రభాతవార్త:**
కలికిరి మండలంలోని పంచాయతీలలో ప్రభుత్వం నుంచి మంజూరైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణ పనులను పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు వేగవంతంగా చేయించాలని ఎంపీడీవో రామకృష్ణ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ నిర్మాణాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులతో సమావేశమై ఆంటి నిర్మాణాలపై అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి బిల్లుల మంజూరులో జాప్యం జరగదని నిధులు మంజూరు చేసేందుకు కొత్త ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని ఆ విషయాన్ని లబ్ధిదారులకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించాలి

**కలికిరి, జులై 11, ప్రభాతవార్త:**
మండలంలోని సచివాలయాల సిబ్బంది సమయ పాలన కచ్చితంగా పాటించాలని ఎంపీడీవో రామకృష్ణ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలికిరి మేజర్ పంచాయతీలోని కలికిరి-3 సచివాలయాన్ని ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి సమస్యలపై సచివాలయాలకు వచ్చే వారితో మాట్లాడి పరిష్కరించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపాలోకి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి?

**పులివెందుల, జులై 11, ప్రభాతవార్త ః**



వైఎస్ఆర్ కడప జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి ఈనెల 15వ తేదీ లోపు తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు సమాచారం. 2023 మార్చి 16న జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా బలపరిచిన ఎం.వి.రామచంద్రారెడ్డి తన సమీప అభ్యర్థి బీజేపీ బలపరిచిన ఒంటేరు శ్రీనివాసరెడ్డిపై 169ఓట్ల తేడాతో గెలుపొందారు. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఓటమి పాలు అవడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిపై కూటమి నాయకులు టార్గెట్ చేసినట్లు సమాచారం. ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి వైఎస్ఆర్ కడప కేంద్రం నందు సాయిబాబా ఉన్నత పాఠశాల పేరుతో ప్రైవేటు విద్యాసంస ఉంది. గత కొన్ని రోజుల క్రితం పాఠశాల భవనం పైకప్పు పడి పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటనపై అధికార ప్రభుత్వం రామచంద్రారెడ్డిపై కేసు నమోదు చేసింది. అంతేకాకుండా పాఠశాల మౌళిక సదుపాయాలపై అధికారులతో విచారణకు ఆదేశించినట్లు తెలిసింది.
అధికార పార్టీ ఒత్తిడి తట్టుకోలేక రామచంద్రారెడ్డి తెదేపాలోకి చేరేందుకు రంగం సిద్ధంచేసుకున్నట్లు సోషియల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఎం.వి.రామచంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు మేనేజ్‌మెంట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అధికార ప్రభుత్వ కేసుల నమోదుతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఎమ్మెల్సీ తెదేపాలోకి చేరేందుకు తన సన్నిహితులతో చర్చించి సిద్ధం అయినట్లు తెలుస్తోంది. అందిన సమాచారం ప్రకారం ఈనెల 15న తెదేపాలోకి చేరే అవకాశాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి.
ప్రస్తుతం తన ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ సభ్యులతో కూడా చర్చలు చేస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనప్పటికీ టీచర్స్ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి టీడీపీలోకి వెళ్తే విధాన పరిషత్‌లో కూడా సంఖ్య బలం పెరగనుంది. ఎం.వి.రామచంద్రారెడ్డి టీడీపీలో చేరతారా లేక వైకాపాలోనే ఉంది అధికార ప్రభుత్వ ఒత్తిడిని తట్టుకుంటారా అన్న విషయమై మరికొన్ని రోజుల్లో కాలమే సమాధానం చెప్పనుంది.

## అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం



**గాలివీడు, జులై 11(ప్రభాతవార్త):**
అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని వైద్యాధికారిణి స్రవంతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంఈఓ పిల్లి నాగరాజుతో కలిసి అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు జనాభా సమస్యలు, కుటుంబ నియంత్రణ, ప్రాముఖ్యత, మాతా శిశు ఆరోగ్యం, గర్భనిరోధక సాధనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేగాక పెరుగుతున్న జనాభా వనరులను దెబ్బతీస్తోందని, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు సమాజానికి పెద్ద సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. జనాభా నియంత్రణకు అందరూ స్వచ్ఛందంగా కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దేవేంద్రారెడ్డి, ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ బడికి వెళ్లాలి



**జమ్మలమడుగు, జులై 11, ప్రభాతవార్త:**
బడిఈడు పిల్లలందరూ ప్రతి ఒక్కరూ బడికి వెళ్లి ఉత్తమ విద్యా బుద్దులు నేర్చుకోవాలని పెద్దముడియం మండల విద్యాశాఖాధికారి చింతకాయల చౌడయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని భీమగుండం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్టం తిరుపాలు మరియు వివధ ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలోని పురవీధుల్లో బడికి పోదాం కార్యక్రమం నిర్వహించారు. బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, రమేష్‌బాబు, నాగరాజు, జాన్సన్ కుమార్, దేవదాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కురబలకోట, జులై 11 ప్రభాతవార్త :**
నేడు ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ హరినారాయణ తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11గంటలకు ఎంపిపి దస్తగిరి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు, అనదికారులు, ప్రజలు పాల్గొని సమస్యలపై విన్నవించాలని కోరారు.

## పండ్లతోటల పెంపకానికి ప్రాధాన్యత

**కురబలకోట, జులై 11 ప్రభాతవార్త :**



ఉపాధి హామీ పథకం కింద పండ్లతోటల పెంపకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని కురబలకోట ఎంపిడిఓ హరి నారాయణ చెప్పారు. ఈ ఆర్తిక సంవత్సరం 2024-25 సంవత్సరానికి గానూ ప్రభుత్వం 150ఎకరాల్లో పండ్లతోటలు పెంచేలా లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. ఇప్పటికే 32మంది రైతులు 44ఎకరాల్లో పండ్లతోటల పెంపకానికి ధరఖాస్తులు చేసుకొన్నారని ఆయన తెలిపారు. పండ్లమొక్కలు బొప్పాయి, నారింజ, జామ, మామిడి, సీతాఫలం, కొబ్బరి, సపోట, అల్లనేరడి వంటి మొక్కల పెంపకానికి ఒకొక్క మొక్క కొనుగోలు, నాటడానికి, సంరక్షణకు ఈజీఎస్ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈజీఎస్ కింద జాబ్‌కార్డులు మంజూరు చేసి కూలీలకు పనికల్పించడం జరుగుతుందన్నారు. బీడుభూములన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీల్డ్ అసిస్టెంట్లతో ఎంపిడిఓ, ఏపిఓ వెంకటేష్ సమావేశం నిర్వహించి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.

## వెలుగుస్కూల్‌లో గుడ్‌విల్ కంప్యూటర్ వార్షికోత్సవం




**మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :**
పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో గురువారం గుడ్‌విల్ కంప్యూటర్స్ 6వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కంప్యూటర్స్ అధినేత అజయ్, వన్‌టౌన్ ఎస్ఐ హరిప్రసాద్, బిజెపి నాయకులు బండి ఆనంద్, జేసిబి మధుసూదన్‌రెడ్డిలు మాట్లాడుతూ వెలుగు స్కూల్‌లో బుద్ధిమాంద్యులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారిలు వారికి మెమోంటోలు అందించి సత్కరించారు. వృద్దులకు, చిన్నారులకు, పండ్లు ఆహార పదార్థాలు వితరణ చేశారు.

## మదనపల్లెలో కిలో టమోటా రూ.64

**మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :**
టమోటా ధరలు గత వారం రోజులుగా గణనీయంగా పెరుగుతున్నాయి. గురువారం మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లె టమోటా మార్కెట్‌యార్డులో మొదటి రకం కిలో టమోటా రూ.64లు ధర పలికింది. మార్కెట్‌యార్డుకు 941మెట్రిక్ టన్నులు టమోటాలు వచ్చాయి. మొదటిరకం పదికేజీల టమోటాబాక్స్ రూ.610 నుంచి 640ల వరకు ధరలు పలికాయి. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడం వల్లే ధరలు పెరిగాయలని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా ఉత్పత్తి కూడా తక్కువుగా ఉండడం వల్లే ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టాలు చవిచూసిన రైతాంగానికి ధరలు పెరగడంతో రైతులు లాభాల బాటలో పయనిస్తున్నారు. ఇవే ధరలు నెల రోజులు పాటు ఉంటే రైతులు అప్పుల బాద నుంచి గట్టు ఎక్కగలరని చెబుతున్నారు. రాష్ట్రంలోనే మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు వ్యాపార లావాదేవీలకు పేరు పొందింది. ఇక్కడి నుంచి మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిస్సా, కర్నాటక, తెలంగాణ, మద్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి చేస్తారు. టమోటా వ్యాపార లావాదేవీలతో మార్కెట్‌లో వేలాదిమంది కూలీలు జీవనం పొందుతున్నారు.



# ప్రపంచ జనాభా దినోత్సవం



చిన్నమండెం, జూలై 11, ప్రభాతవార్త :
స్థానిక ఆదర్శ పాఠశాలలో జాతీయ సేవా పథకం 1,2 విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. నిత్యం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రకృతి వనరుల పెరగడం లేదు. ఆహారకారత, సహజవనరులతో పాటు నిరుద్యోగ, అవినీతి, వాతావరణ, కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని ప్రిన్సిపాల్ నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జనాభా పెరుగుదల నియంత్రణ అనివార్యమని, చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని ఎన్ఎస్ఎస్ పిఒ నాగనవీన్ కుమార్, సుబ్బరాయుడు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జనాభా పెరుగుదల నేటి భావిభారత యువత మీద ప్రతికూల ప్రభావాలు కలిగిస్తుందని, దీనిని అరికట్ట గల మార్గాలను కూడా నేటి యువత సూచించాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ర్యాలీ నిర్వహించి వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల తనిఖీ



చిన్నమండెం, జూలై 11, ప్రభాతవార్త :
మండలంలోని మల్లూరు గ్రామం చిన్నమండెం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మల్లూరులో ఆర్టికల్చర్ ద్వారా పండ్ల తోటల పెంపకం, చిన్నమండెంలో పండ్ల తోటలలో గుంతలు తవ్వకం, ట్రంచ్ పనులను పరిశీలించి తగు సూచనలిచ్చారు. ఉపాధి పనుల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా పనులను నాణ్యతగా నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. అలాగే కూలీలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఉపాధి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సదుపాయాలు మెరుగు పరచండి

పులివెందుల టౌన్, జూలై 11, ప్రభాతవార్త :
జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ బాలుర వసతిగృహాల్లో మౌళిక సదుపాయాలు మెరుగు పరచాలని భాజపా ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడుమూర్తి శ్రీరాములు అన్నారు. కడపలో జిల్లా కలెక్టరు లోతేటి శివశంకర్‌ను గురువారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను ఆయన కలెక్టరుకు వివరించారు. పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## జగన్ హయాంలో అస్తవ్యస్తమైన విద్యా వ్యవస్థ

వేంపల్లె, జూలై 11, ప్రభాతవార్త :
గత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి విద్యార్థుల పట్ల కంసమామగా, శకుని మామగా ప్రవర్తించాడన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన 117 జీవో ప్రాథమిక విద్య ప్రాణం తీసిందని ఆయన అన్నారు. ప్రైవేటు, ఎయిడెడ్, పీజీ కళాశాలల్లో పీజీ కోర్సులు చదివే విద్యార్థులకు విద్యాదీవెన, వసతిదీవెన పథకాలు వర్తించవని జగన్ ప్రభుత్వం జీవో 77 జారీ చేసి ఉన్నత విద్య ఉరుసు తీసిందన్నారు. జగన్ పాలనలో పాఠశాలలు, కళాశాలలు, ట్రిపుల్‌ఐటీలు గంజాయి కేంద్రాలుగా తయారయ్యాయని అన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.77, 117 జీవోలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని, విద్యాలయాల్లో గంజాయి, మాదకద్రవ్యాలను అరికట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## వేంపల్లెలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయండి

వేంపల్లె, జూలై 11, ప్రభాతవార్త :
పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కోరారు. గురువారం అనంతపురంలో ఉన్న మంత్రిని గాలిహరిప్రసాద్ సాదరాభిమానంగా కలిశారు. వేంపల్లె ప్రాంతంలో కిడ్నీ వ్యాధి బాధితులు అధిక సంఖ్యలో ఉన్నారని, వీరంతా దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలంటే కష్టంగా ఉందని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో మౌళిక వసతుల పెంపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆసుపత్రిలో సిబ్బంది కొరతను పరిష్కరించేందుకు దృష్టి సారించాలని కోరారు.

## యురేనియం ఉద్యోగుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

పులివెందుల రూరల్, జూలై 11, ప్రభాతవార్త :
వేముల మండలంలోని తుమ్మలపల్లె యురేనియం కర్మాగారంలోని ఉద్యోగులకు గురువారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. అటామిక్ ఎనర్జీ శాఖ 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌కు డాక్టర్ ఎస్.కె.సత్పతి, జనరల్ మైన్స్ మేనేజరు మనోజ్‌కుమార్, కంపెనీ సెక్రెటరీ బి.సి.గుప్తా, జనరల్ మేనేజరు ఎం.ఎస్.రావులు ప్రారంభించారు. టీఎంపీఎల్ మిల్లు, టీఎంపీఎల్ మైన్స్ జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. విన్నర్స్‌గా టీఎంపీఎల్ మిల్లు విజేతగా నిలిచింది. మైన్స్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది.

# జూనియర్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్ర మహిళల జోరు






పులివెందుల, జూలై 11, ప్రభాతవార్త :
పులివెందుల పట్టణంలోని ధ్యాన్‌చంద్ క్రీడామైదానంలో జరుగుతున్న రెండవ జాతీయ సౌత్‌జోన్ హాకీ జూనియర్ ఛాంపియన్‌షిప్ లీగ్ పోటీల్లో ఆంధ్ర బాలికల జట్టు జోరు కొనసాగగా బాలుర జట్టు చతికిల పడింది. మహిళల విభాగంలో ఏపీ, తెలంగాణతో జరిగిన మ్యాచ్‌లో 11-0 భారీ తేడాతో గెలుపొందారు. ఆంధ్ర తరపున బొమ్మ అంకిత, కొఠారి లలిత, బొబ్బిలి ఝాన్సీలు చెరో మూడు గోల్స్ చేయగా లోమడ హరిత, లక్క యువరాణిలు చెరో గోల్ చేశారు. ఆంధ్ర బాలు జట్టు, కర్ణాటక జట్టు చేతిలో 4-0 గోల్స్ తేడాతో ఓడిపోయింది. కేరళ బాలికల జట్టు పుదుచ్చేరి జట్టుపై 5-0గోల్స్ తేడాతో, కర్ణాటక జట్టు తమిళనాడు జట్టుపై 3-1గోల్స్ తేడాతో, తమిళనాడు బాలుర జట్టు పుదుచ్చేరి జట్టుపై 7-0తేడాతో, తెలంగాణ బాలురజట్టు కేరళపై 3-0 తేడాతో గెలుపొందాయి. మొదటిసారి పులివెందులలో జాతీయ క్రీడలు జరుగుతుండడం, బాలుర, బాలికల క్రీడాకారులు పోటాపోటీగా ఆడుతుండడంతో పులివెందుల వాసులు పెద్ద ఎత్తున స్టేడియంకు తరలివచ్చి మ్యాచ్‌లను వీక్షిస్తున్నారు.

# ఎంపీ సీఎం రాక సందర్భంగా నేడు ప్రొద్దుటూరులో భారీ ర్యాలీ



ప్రొద్దుటూరు, జూలై 11, ప్రభాతవార్త :
టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థిగా అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీచేసి సుమారు 3లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన ఎంపీ సీఎం రమేష్ సొంతగడ్డకు విచ్చేస్తున్న సందర్భంగా శుక్రవారం ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్న భారీ ర్యాలీకి బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సీఎం రమేష్‌నాయుడు పిలుపునిచ్చారు. గురువారం ప్రొద్దుటూరులోని పీఎన్ఆర్ కల్యాణ మండపంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాయలసీమ, కడప జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తూ కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధించే దిశగా సీఎం రమేష్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. అలాంటి సేవా తత్పరుడు మొట్టమొదటిసారి ఉత్తరాంధ్రకు చెందిన అనకాపల్లి ఎంపీగా విజయం సాధించి కడప జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా భారీగా స్వాగతం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎంపీ సీఎం రమేష్ శుక్రవారం ఉదయం 9.00గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారని, అనంతరం కడప పెద్దదర్గా సందర్శించి ఆశీస్సులు అందుకుంటారన్నారు. అక్కడ నుండి ఉదయం 10.00గంటలకు దేవునికడప వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారన్నారు. అనంతరం చెన్నూరు, ఖాజీపేట, మైదుకూరు మీదుగా మధ్యాహ్నం 12.00గంటలకు ప్రొద్దుటూరు చేరుకుంటారన్నారు. ప్రొద్దుటూరులోని రిలయన్స్ పెట్రోలు బంకు నుండి ఓపన్‌టాప్ జీపులో అభిమానులకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీగా బయలుదేరి కొత్తబస్టాండు, శివాలయం సర్కిల్, రాజీవ్‌సర్కిల్ చేరుకుని గాంధీ రోడ్డు మీదుగా మధ్యాహ్నం 2.00గంటలకు చేరుకుంటారని వివరించారు. ఈ ర్యాలీలో అశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ సీఎం రమేష్‌కు స్వాగతం పలికేందుకు విచ్చేసిన బీజేపీ, జనసేన, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం పొట్లదుర్తిలో విందు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, టీడీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలరు ఖలీల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 13 వార్డులో పర్యటించిన మున్సిపల్ కమీషనరు, కౌన్సిలరు ఇర్ఫాన్



ప్రొద్దుటూరు, జూలై 11, ప్రభాతవార్త :
ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని 13వ వార్డు కౌన్సిలరు ఇర్ఫాన్‌బాషా విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కమీషనరు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా శివాలయం సెంటర్, మైదుకూరు రోడ్డు, శ్రీనివాసనగర్, సున్నంబట్టి వీధుల్లో పర్యటించి అక్కడి పారిశుధ్య సమస్యల గురించి కమీషనరుకు కౌన్సిలరు ఇర్ఫాన్‌బాష వివరించారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన కమీషనరు తక్షణమే అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సున్నంబట్టి వీధిలో నిలిచిపోయిన ప్రధాన కాలువ సమస్యను పరిష్కరించాలని కౌన్సిలరు కోరారు.

## నకిలీ పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్

ముద్దనూరు, జూలై 11, ప్రభాతవార్త :
ముద్దనూరు మండల పరిధిలోని చిన్నదుద్దేల గ్రామ పొలాల్లో సర్వే నంబరు 25లో బోరెడ్డి పార్వతమ్మకు చెందిన 4.54 ఎకరాల భూమిని అక్రమంగా ఆధార్‌కార్డులో పేర్లు తప్పుగా నమోదు చేసి వ్యక్తిని, అతనికి సహకరించిన నెట్‌సెంటర్ వ్యక్తిని అదుపులోకి తీసుకుని జమ్మలమడుగు కోర్టులో గురువారం హాజరు పరిచినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. సీఐ తెలిపిన మేరకు చిన్నదుద్దేల గ్రామానికి చెందిన బోరెడ్డి వెంకట మదన్‌మోహన్‌రెడ్డి, ఆయన అత్త సానం సావిత్రమ్మ ఆధార్‌కార్డులో బోరెడ్డి ప్రభావతిగా మార్పించి ఈ ఏడాది ఫిబ్రవరి 22న ముద్దనూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. భూమి యజమానురాలికి బోరెడ్డి ప్రభావతమ్మకు విషయం తెలియడంతో అధికారులకు ఫిర్యాదు చేయగా ముద్దనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది విచారణ జరిపి బోరెడ్డి వెంకట మదన్‌మోహన్‌రెడ్డి ఆయనకు సమకరించిన సబ్‌రిజిస్ట్రార్ దర్బా మహబూబ్‌బాషాలపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితులను జమ్మలమడుగు కోర్టులో హాజరు పరిచామని, మిగిలిన నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని సీఐ వెల్లడించారు.



# నేడు ఎంపీ రమేష్ ప్రొద్దుటూరు రాక

ప్రొద్దుటూరు, జూలై 11, ప్రభాతవార్త :
కడప జిల్లా పొట్లదుర్తి వాసి అయిన అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌నాయుడు శుక్రవారం విచ్చేస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు బీజేపీ శ్రేణులు తరలిరావాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు వంకదార నాగేంద్రరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రమేష్‌నాయుడు భారతీయ జనతాపార్టీ ఎంపీగా విజయం సాధించి తొలిసారిగా తన స్వగ్రామానికి విచ్చేస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరులో భారీగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 9.30గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు ఆయేన చేరుకుంటారని, కడప పెద్దదర్గా, దేవునికడప వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన అనంతరం అక్కడ నుండి చెన్నూరు, ఖాజీపేట, మైదుకూరు, చాపాడు మీదుగా ర్యాలీగా ప్రొద్దుటూరుకు చేరుకుంటారని, అనంతరం మైదుకూరు రోడ్డు, శివాలయం సర్కిల్, రాజీవ్‌సర్కిల్, టి.బి.రోడ్డు, గాంధీరోడ్డు మీదుగా స్వగ్రామం పొట్లదుర్తికి చేరుకుంటారని ఆయన వివరించారు. ఈ ర్యాలీని బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



# గంగజాతరలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



రామసముద్రం, జులై 11 ప్రభాతవార్త :
మండలంలోని మినికి పంచాయితీ ఎం.గొల్లపల్లె గ్రామంలో జరిగిన గంగజాతరలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారి దీవెనలు మనందరిపై ఉండాలని ఆకాక్షించారు. గత రెండు రోజులుగా గంగజాతరలో మహిళలు దీలుబోణాలు పట్టి మొక్కులు తీర్చుకొంటున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో దేవతను ఊరేగింపు నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయల్లోని రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎల్లవేలలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి మండల అధ్యక్షులు క్రిష్ణంరాజు మాజీ టిడిపి అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి, శివశంకర్, లోకేష్, రెడ్డప్పరెడ్డి, ఆనందరెడ్డి, సూరీ, వెంకటరమణ, సయ్యద్, యల్లప్ప, అల్తాఫ్‌బాషా, ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్‌సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు 30శాతం ఐఆర్ ప్రకటించాలి



రామసముద్రం, జులై 11 ప్రభాతవార్త :
ఉద్యోగ ఉపాధ్యాయులకు 30శాతం ఐఆర్ ప్రకటించాలని జిల్లా ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి పోకల మదుసూదన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియాల మురళిలు డిమాండ్ చేశారు. గురువారం మండల ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా చెంబకూరు మట్లవారిపల్లె, రామసముద్రం ఉన్నత పాటశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెందిన పిఆర్‌సి, డిఏ పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాద్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి అయూబ్‌ఖాన్, రమాదేవి, సురేష్, ప్రదానోపాద్యాయులు విష్ణుప్రియ, బాల సుబ్రమణ్యం, గాయత్రి,జగన్నాద, శాంతి, ఆశాజ్యోతి, శివశంకర్, శ్రీరాములురెడ్డి, బాలాజి, సుబ్బారెడ్డి, క్రిష్ణమూర్తిలు పాల్గొన్నారు.

## మల్లూరమ్మ ఆలయం వద్ద ప్రారంభమైన మహాభారతం



చిన్నమండెం, జూలై 11, ప్రభాతవార్త :
మండలంలోని కొత్తపల్లె గ్రామం మాండవ్యనది ఒడ్డున వెలసిన మల్లూరమ్మ ఆలయం ప్రాంగణంలో గురువారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహాభారతం, హరికథ ప్రారంభమయింది. ఐదు రోజుల పాటు నిర్వహించే హరికథను భాగవతారిని శారద ప్రజారంజకంగా వివరించనున్నారు. ఆలయం మరమ్మతులు జరుగుతున్నందున రాత్రి నాటక ప్రదర్శనలు ఉండవని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాండవుల విగ్రహాలకు పూజలు నిర్వహించి హరికథను ప్రారంభించారు.

## వేరుశెనగ పంటలు మెలుకవలు పాటించాలి



చిన్నమండెం, జూలై 11, ప్రభాతవార్త :
మండలంలోని కొత్తపల్లె గ్రామంలో వేరుశెనగ పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్రానాయక్ సందర్శించారు. ఈఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేరుశెనగ పంట పూత దశలో ఎకరాకు 200 కేజీలు జిప్సమ్ వేయాలని సూచించారు. దీని వలన కాయ పెరగడమే కాకుండా నూనే శాతం కూడా పెరుగుతుందని రైతులకు వివరించారు. అదే విధంగా పొలంలో కలుపు కూడా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఎడిఎ కె. శ్రీలత, చిన్నమండెం ఎఒ బి. గీత, విఎఎ శివ, రైతులు పాల్గొన్నారు.




వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా
రాయచోటి కలెక్టరేట్, రాయచోటి అర్బన్, రాయచోటి క్రైం, గుర్రంకొండ, కలకడ, పెద్దమండెం, సుండుపల్లె, మంగంపేట, వాయల్పాడు, పెద్దతిప్పసముద్రం

కడప జిల్లా
కడప కలెక్టరేట్, కడప అర్బన్, వల్లూరు, చెన్నూరు, జమ్మలమడుగు అర్బన్, మైలవరం, యర్రగుంట్ల

మీ పూర్తి బయోడేటాతో 12వ తేది శుక్రవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086


## పశుగ్రాసు పై అవగాహన

ముద్దనూరు,జులై 11,ప్రభాతవార్త:
పశు గ్రాసు వారోత్సవాలు ప్రతి సంవత్సరం జులై నెల 7వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జరుగుతున్నాయి.పశు గ్రాసు వారోత్సవాలలో భాగముగా పశు వైద్య అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలె గురువారం నాడు ముద్దనూరు మండలము లోని కొత్తపల్లి గ్రామములో ఏక వార్షికాలు అయినటువంటి జొన్న,మొక్క జొన్న, సజ్జ, పిలికల సెసరలు,అలసందలు,బహు వార్షికాలు అయినటువంటి సూపర్ సేవియర్,పారా గ్రాస్,గ్రీన్ గ్రాస్,లూసర్స్ వంటి పచ్చి గడ్డి వాడడము వలన కలుగు ప్రయోజనాలు పాడి రైతులకు వివరించడము. జరిగినడి పచ్చి గడ్డి పశువులకు పెట్టడము వలన పశువులు ఆరోగ్యముగా పెరుగుతాయి.అధిక పాల ఉత్పత్తి జరుగుతుంది మరియు పాలల్లో వెన్న శాతము పెరుగుతుందని.తద్వారా పాడి రైతులకు ఎక్కువ ఆధాయము సమకూరుతుంది వివరించారు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశు సహాయక సిబ్బంది శశిరేఖ, నాగమయ్య, యాసీన్, లావణ్య, వారేంద్ర రైతులు పాల్గొన్నారు.



## గొర్రెలకు మేకలకు టీకాలు వేయించుకోవాలి

ముద్దనూరు,జులై 11,ప్రభాతవార్త:
ముద్దనూరు మండలము లోని యాదవ సోదరులు గత కొంతకాలంగా గొర్రెలకు మేకలకు నోటిలో గుల్లలు వస్తున్నాయని అధికారులకు తెలపడంతో గురువారం నాడు పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ తిమ్మాపురము గ్రామములో గొర్రెలకు మరియు మేకలకు నీలి నాలుక(బ్లూ టంగ్)టీకాలు వేయడము జరిగినది. మండలము లోని ప్రతి గొర్రెలు మరియు మేకల యజమానులు, కాపరులు ఈ బ్లూ టంగు టీకాలు వారి గొర్రెలు మేకలకు వేసుకోవాలని తెలిపారు.లేనిచో నోటి పుండ్లు,జ్వరము వచ్చి గొర్రెలు మేకలు నీరిశించి పోయి చనిపోయే అవకాశం ఉంది.ఎవరైనా ఇంకా బ్లూ టంగు టీకాలు వేసుకోక పోతే ఇప్పటికైనా వేసుకోవాలని కోరుతున్నాము. మండలములో ఇప్పటివరకు దాదాపు 9500 గొర్రెలు మరియు మేకలకు బ్లూ టంగ్ టీకాలు వేసాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, పశు సహాయక సిబ్బంది శశిరేక, నాగమయ్య, యాసిన్, లావణ్య, వారేంద్ర పాల్గొన్నారు.



## కూటమి ఏర్పడటం శుభసూచకం

పీలేరు, జూలై 11 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికలలో మహాకూటమిగా తెదేపా, జనసేన, బీజేపీ ఏర్పడటం అందరికి శుభసూచకం అని ప్రజలు ఇచ్చిన విజయాన్ని సంతప్తి చెందడమే కాకుండా ప్రజలకు మరింత సేవ చేసి చేరువయ్యేందుకు ప్రజలకు దగ్గర చేశాయని పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి దినేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన రాష్ట్ర రాజధానిలో కూటమిలో భాగంగా జనసేన పార్టీకి చెందిన హరిప్రసాద్‌ను ఎమ్మెల్సీగా ఎన్నుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం దుశ్శాలువతో సన్మానించినట్లు దినేష్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి నియోజకవర్గ సమస్యలు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మొలక నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




